

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 269 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 25, ఆగస్టు 2025 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# మళ్లీ అధర్మమేనా ?







## ఐపిఎస్‌కు సుప్రీం పాఠం.. తెలుగు తమిళ పోరాటమేంటి?

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

కర్ణాటక ధర్మస్థలంలో దారుణాలు,మానవ మహిళా కంకాళాల అన్వేషణ దేశంలోనే తీవ్ర సంచలనం కలిగించింది. అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవలసి వచ్చింది. సనాతన ధర్మ పరిరక్షకులుగా ఊరేగేవాళ్లు వూరుకున్నా వామపక్షాలు,మహిళా,ప్రజా సంఘాలు ఆందోళన చేశాయి. ఒకటికి రెండు సిట్‌లను నియమించిన ప్రభుత్వం తవ్వకాల పనిలో పడింది. పదకొండు చోట్ల తవ్వితే ఒకచోటనే అస్తిపంజరం బయటపడిందంటూ తర్వాత సన్నాయి నొక్కులు మొదలైనాయి. ఈ దారుణాలను బయటపెట్టిన మాజీ పారిశుధ్య కార్మికుడి ఉద్దేశాలపై కథనాలు మొదలెట్టారు. హిందూ పుణ్యక్షేత్రమైన మంజునాథ ఆలయం ప్రతిష్టను దెబ్బ తీసే కుట్ర అనీ అసలు ఆ ఆలయం జైన ధర్మకర్తల చేతుల్లో వుండటమేమిటని మరో మీమాంస లేవనెత్తారు. పోలీసు స్టేషన్లలో కేసుల మూసివేత నుంచి చుట్టుపక్కల ఇళ్లలో తప్పిపోయిన వారి గురించిన ఫిర్యాదుల వరకూ ఎన్ని వున్నా అక్కడ పెద్దగా ఏమీ దొరకలేదనే కథలు వ్యాప్తిలో పెట్టారు. సిపిఎం వంటివి గట్టిగా ఈ విషయంపై నిజాలు తేల్చాలని పట్టుపడుతున్నా పాలక పార్టీలు మౌన ముద్ర దాల్చాయి. పాలక పార్టీగా వున్న కాంగ్రెస్ కూడా జంకుతోనే అడుగులు వేసింది. బిజెపి, ఆర్.ఎస్.ఎస్ ల హడావుడి చూసి అదీ వెనక్కు తగ్గుతున్నది. ఇక చివరగా ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ వచ్చిన ఫిర్యాదుపైనే సందేహాలు వెలిబుచ్చడంతో ఇది అధికారిక విధానంగా మారింది. తమ పార్టీ రాజ్యసభ ఎం.పి వీరేంద్ర హెగ్గడే ధర్మకర్త గనక బిజెపి ముందునుంచే వెనక్కు లాగుతున్నది. నెమ్మదిగా ఈ దర్యాప్తుకు తవ్వకాలకు స్వస్తి చెబుతారనే సందేహాల మధ్య ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకీయం రాస్తూ మత రాజకీయాల కోసం మారణహోమం ఆరోపణలను వదలిపెట్టవద్దని హెచ్చరించింది. ఈ క్రమంలో మరెన్ని ఘోరాలు ఏ రూపంలో బయటికి వస్తాయో తేల్చడం అవసరమని పేర్కొంది.

**ఐపిఎస్‌కు సుప్రీం పాఠం**

ఐఎఎస్, ఐపిఎస్ అధికారులుగా వున్నవారు చాలామంది నిబంధనల ప్రకారం పని చేయకుండా అధికారంలో వున్నవారి అడుగులుకు మడుగు లెత్తడం, అక్రమాలకు సహకరించడం రోజూ చూస్తున్నదే. ఏ.పి లోనైతే వైసిపి సర్కారు

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## 20 ఏళ్ల తరువాత ఓయూకు సీఎం

సమస్యల పరిష్కారంపై విద్యార్థుల ఆశలు
రెండు దశాబ్దాల తర్వాత ఓయూకు సీఎం రేవంత్ రెడ్డి
విద్యా సంస్కరణలపై ప్రసంగించనున్న ముఖ్యమంత్రి
వేల సంఖ్యలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులు
భూకబ్జాలు, విద్యార్థి సంఘ ఎన్నికల నిర్వహణపై విద్యార్థుల డిమాండ్
సీఎం దృష్టికి సమస్యలు తీసుకెళ్లేందుకు సిద్ధమైన విద్యార్థి లోకం

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్:**



తెలంగాణ ఉద్యమాలకు ఊపిరిపోసిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోకి సుమారు రెండు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి అడుగుపెట్టనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సోమవారం (25న) ఓయూను సందర్శించి, రాష్ట్ర విద్యారంగంలో చేపట్టనున్న సంస్కరణలపై కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ చారిత్రక పర్యటన నేపథ్యంలో, ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారంపై విద్యార్థులు గంపెడాశలు పెట్టుకున్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తమ గోడును వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. యూనివర్సిటీలో అధ్యాపక, అధ్యాపకేతర

- మిగతా 2లో..

## పంజాబ్‌లో పేలిన గ్యాస్ ట్యాంకర్

**ఏడుగురు దుర్మరణం.. ట్రక్కును ఢీ కొట్టడంతో పేలుడు**

**భారీగా ఎగిసిపడ్డ మంటలు**

**ఘటనా స్థలంలోనే ఇద్దరు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఐదుగురు మృతి**

పంజాబ్ లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి ఓ ఎల్పీజీ గ్యాస్ ట్యాంకర్, ట్రక్కు ఢీ కొన్నాయి. దీంతో గ్యాస్ ట్యాంకర్ పేలిపోయింది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు. ఆదివారానికి మృతుల సంఖ్య ఏడుకు చేరింది. గాయాలపాలైన మరో పదిహేను మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. హోషియార్‌పూర్ జిల్లాలోని మండియాలాలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై డిప్యూటీ కమిషనర్ ఆషికా జైన్ స్పందిస్తూ.. ప్రమాద సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందించామన్నారు. ఘటనాస్థలానికి అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్‌లు మరియు పంజాబ్ పోలీసులు చేరుకుని బాధితులకు సాయం అందించారు. గాయపడిన వారిని అంబులెన్స్ లలో సమీప ఆసుపత్రులకు తరలించినట్లు వెల్లడించారు. ట్రక్కును ఢీ కొట్టడంతో ట్యాంకర్ నుంచి గ్యాస్ లీక్ అయిందని, దీంతో పేలుడు సంభవించిందని చెప్పారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పంజాబ్ మంత్రి రవ్‌జోత్ సింగ్ పరామర్శించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారు.



## జనహిత రెండో విడత పాదయాత్ర కు చొప్పదండి ప్రజానీకం బ్రహ్మరథం

**జై భీమ్ న్యూస్ కరీంనగర్**

ప్రజాసంకల్పంతో ఉప్పొంగిన జన సముద్రం మధ్య కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ 'జనహిత' రెండో విడత పాదయాత్ర. పాదయాత్రకు ముఖ్య అతిథిగా ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. సహచర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ముఖ్య నేతలు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## ముగిసిన సురవరం అంతిమయాత్ర

భౌతికకాయం గాంధీ ఆసుపత్రికి అప్పగింత
సీపీఐ సీనియర్ నేత సురవరంకు కన్నీటి వీడ్కోలు
అధికార లాంఛనాలతో అంతిమయాత్ర
ఎర్ర జెండాలతో పాల్గొన్న సీపీఐ కార్యకర్తలు
గన్ సెల్యూట్ సమర్పించిన పోలీసులు

## తెలంగాణలో దారుణం..

గర్భిణీని ముక్కలుగా నరికిన భర్త..
మూసీలో శరీర భాగాలు! 5

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# మళ్లీ అధర్మమేనా?

మొదటి పేజీ తరువాయి

ఓడి, కూటమి వచ్చాక ఇది రోజువారి చర్చగా వుంటున్నది. గతంలో కీలక బాధ్యతలు నిర్వహించిన అనేక మంది కటకటాల పాలై కేసులు ఎదుర్కొంటున్నారు. అధికార యంత్రాంగాన్ని కూడా రాజకీయ విధేయతలను బట్టి విభజించ చూస్తున్న స్థితి. ఈ నేపథ్యంలో ఓ ఐపిఎస్ అధికారికి సుప్రీంకోర్టు గట్టిగా మొట్టికాయలు వేసింది. మీరు రాజ్యాంగానికి విధేయంగా వుంటారా లేక రాజకీయ బాసులకా అని ప్రశ్నించింది. బీహార్‌లో అశోక్ మిశ్రా స్పెషల్ పోలీస్ విభాగంలో పనిచేస్తున్నారు. కొన్నేళ్ల కిందట ఒక హత్య కేసులో శిక్షననుభవిస్తున్న నిందితులను విడుదల చేయొచ్చని ఆయన సుప్రీం కోర్టులో అఫిడవిట్ సమర్పించడంపై ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. గత ఏడాది ఒక హత్య కేసులో నిందితులను విడుదల చేయాలని హైకోర్టు తీర్పునిచ్చింది. అంతకు ముందు జిల్లాలో అధికారిగా వుండి వారిని జైలుకు పంపిన మిశ్రానే ఇప్పుడు స్పెషల్ బ్రాంచి తరపున ఇచ్చిన వాంగ్మూలం మేరకు ఆ నిర్ణయం తీసుకుంది. హతుని భార్య దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అమానుల్లా ధర్మాసనం మిశ్రా తీరును తప్పు పట్టింది. మీరే అధికారిగా వుండి పోలీసు దర్యాప్తు జరిపిన దానికి భిన్నంగా ఇప్పుడెలా చెబుతారని ఆక్షేపించింది. లేఖ ద్వారా ఆయన క్షమాపణ చెబితే కుదరదని సముఖానికి రప్పించింది. చివరకు అన్ని విధాల క్షమాపణ చెబుతున్నానని, ఎవరో చెప్పింది వినడం వల్ల సమాచార లోపంతో ఈ పొరబాటు చేశానని ఆ ఎస్.పి మొరపెట్టుకున్నారు. ఈసారికి వదిలేస్తున్నాంగానీ దీన్నించి మీరు నేర్చుకోవలసింది నేర్చుకోండని న్యాయమూర్తులు ఆమె అభ్యర్థన ఆమోదించారు.

**తెలుగు తమిళ పోరాటమేంటి?**

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డిఎ తరపున సి.పి రాధాకృష్ణన్ పోటీ చేస్తుండగా ఇండియా వేదిక వామపక్షాల నుంచి జస్టిస్ సుదర్శన్ రెడ్డి రంగంలో వున్నారు. మొదట ఇండియా వేదిక తరపున కూడా తమిళనేత అన్నాదురై వంటి వారిని నిలబెట్టాలని సూచనలు వచ్చినా చివరకు నిలవలేదు. కరుడుగట్టిన ఆర్.ఎస్.ఎస్ వాది సి.పి ని తాము బలపర్చే ప్రసక్తి లేదని డిఎంకె తేల్చి చెప్పడంతో ఈ ఘట్టం ముగిసింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి దక్షిణాది వారే కావడం, న్యాయమూర్తిగా నేపథ్యం పోటీ స్వరూపాన్నే మార్చేశాయి. మానవ హక్కులు, రాజ్యాంగం వంటివి ముందుకొచ్చి నిలిచాయి. అయితే ఇప్పటికీ కొంతమంది కావాలని ఇదేదో తమిళ తంబికి తెలుగు పెద్దకు మధ్య యుద్ధమన్నట్టు చిత్రించేందుకు విఫలయత్నం చేస్తున్నారు. అయితే వాస్తవానికి తెలుగువారిగా ఆయనను ప్రాంతీయ పార్టీలు తప్పక బలపర్చాలి కదా? కానీ తెలుగుదేశం, జనసేన, ఎన్‌డిఎ భాగస్వాములుగా మొదటే సి.పి ని మోయడం మొదలెట్టాయి. ఇక సుదర్శనరెడ్డి తెలంగాణకు చెందినవారు గనక ఎప్పటికప్పుడు ప్రాంతీయ కార్డు తీసే బిఆర్ఎస్ ఎన్‌డిఎ లో భాగస్వామి కూడా కాదు. అయినా బలపర్చాలి కదా? అంటే సూటిగా చెప్పకుండా మీనమేషాలు లెక్కపెడుతున్నది. చివరకు తటస్థంగా వుండొచ్చని కూడా సంకేతాలు వదులుతున్నది. వైసిపి అధినేత జగన్‌దీ ఇదే పరిస్థితి. కాకపోతే ఆ పార్టీ సూటిగా మద్దతు ప్రకటించేసింది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థానాలకు ఏకగ్రీవంగా ఎన్నిక జరగాలని వారు ఒక వింత వాదన చేస్తుంటారు. ఈ మద్దతుకుగాను కేంద్రం నుంచి రాష్ట్రావసరాలేవీ సాధించుకోలేదని ఒకరినొకరు అనుకునేవారు గానీ ఇప్పుడు ఇద్దరూ పోటీ పడి మోయడానికే సిద్ధమైనారు. మరో వంక చంద్రబాబు, కెసిఆర్, పవన్, జగన్ కూడా సుదర్శన్ రెడ్డికే మద్దతునివ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కానీ అది లాంఛనమేనని అందరికీ తెలుసు.ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ బిజెపితో ఎప్పుడో బ్రహ్మ ముడి బిగించుకున్నాయి కదా?

# మత సామరస్యానికి ప్రతీక పొలాల పండగ : కోట హేమాజీ రావు

**పొలాల అమావాస్య వేడుకలను సర్ సిల్క్ కాలనీలో ఘనంగా నిర్వహించరు**

**కగజ్ నగర్ జై భీమ్ న్యూస్ (కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) :**



పొలాల అమావాస్య వేడుకలను కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మరియు ప్రతి తాలూకా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. అయితే కాగజ్నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీలో గత 15 సంవత్సరాలుగా పొలాల ఎడ్ల పండగను నిర్వహించుకునే తీరు అద్భుతం. పండగ రోజు ఇంట్లో మట్టి ప్రతిమలు, వ్యవసాయ పనిముట్లను ఉంచి పూజలు చేస్తూ, బసవన్నలను సైతం కాలనీ ప్రజలతో సహా ఊరేగింపుగా శోభాయాత్ర చేస్తూ. పోలాల అమావాస్య పండగను చాలా అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. ఇలా పొలాల పండుగ జరుపుకునే తీరును చూసి సర్వత్ర ఇది చర్చనీమైంది. ఈ సందర్భంగా కాలనీ పెద్ద అయినా కోట హేమాజీరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా కాలనీవాసులు చాలా అందంగా వైభవంగా పోలాల పండుగ జరుపుకుంటామని వేరే ఊళ్ళలో రాష్ట్రాల్లో ఉన్న మా కాలనీ వాసులు ప్రతి ఒక్కరు ఈ పొలాల పండుగకు తప్పకుండా హాజరై మాకు సహకరించి మాకు తోడుగా ఉంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట రామయ్య, కోట హిమాజీరావు, కోట రావోజీ, కోట లక్ష్మణ్, సాపిడి జానకిరామ్, సాపిడి తిరుపతి బాబు, కామెరీ దుర్గయ్య, జాడి దుర్గయ్య, దుర్గం రాజేశ్వర్, వామన్ రావు, మరియు కాలనీ పెద్దలు కుటుంబ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డును తవ్వారు మరిచారు అధికారుల నిర్లక్ష్యం

**వాంకిడి జై భీమ్ న్యూస్ (కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) :**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోనీ వాంకిడి అంబేద్కర్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు ను నీళ్ల పైపు లైన్ లీకేజి ఉందని ప్రముఖ నాయకుడు సీసీ రోడ్డు ను పగల గొట్టి పైప్ లైన్ పనులు పూర్తి చేసి పనులు ముగిసిన తర్వాత సిసి రోడ్డును పునర్నిర్మిస్తానని చెప్పినా అతను ఇప్పటికి మూడు నెలలు కవస్తున్న పట్టించుకోవడంలేదని అంబేద్కర్ నగర్ కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వర్షాకాలంలో వర్షాలు రావడంతో రోడ్డుపై నిలిచిన మురికి నీటి వల్ల దోమలు వ్యాప్తి చెంది కాలనీవాసులకు డెంగ్యూ మలేరియా వంటి తీవ్ర జ్వరాలు వస్తున్నాయని తెలిపారు సదురు వ్యక్తికి ఎన్నిసార్లు రోడ్డు వేయాలని తెలిపిన పట్టించుకోవడంలేదని అలాంటి వారిపై జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.



# సిద్దిపేటలో ఆరోగ్య సంక్షోభంపై హరీశ రావు ఆందోళన, ప్రభుత్వానికి సూచనలు




**సిద్దిపేట జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలోని తిమ్మాపూర్‌లో ఆదివారం మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించి, పారిశుద్ధ్య లోపాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వైరల్ జ్వరాల కారణంగా మహేశ్ (35) మరియు శ్రవణ్ (15) మృతి చెందిన సంఘటన గుండెల్ని కలచివేసిందని, ఈ ఘటనలో బాధిత కుటుంబాలను ఆయన స్వయంగా కలిసి ఓదార్చారు. ప్రభుత్వం ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తూ మొద్దు నిద్రలో ఉందని ఆయన విమర్శించారు. తిమ్మాపూర్‌లో డెంగీ కారణంగా ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, సుమారు 50 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని హరీశ్ రావు వెల్లడించారు. ఈ పరిస్థితి పారిశుద్ధ్య వ్యవస్థలో తీవ్ర లోపాలను సూచిస్తోందని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో డెంగీ నియంత్రణకు తగిన సదుపాయాలు కల్పించాలని, ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా, హరీశ్ రావు బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు మరియు వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు మెరుగుపరచాలని, డెంగీ వంటి వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఒత్తిడి చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటే ఇలాంటి దుర్ఘటనలను నివారించవచ్చని హరీశ్ రావు అభిప్రాయపడ్డారు. సిద్దిపేట జిల్లాలోని ప్రజలు ఈ సమస్యపై అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ్యం మరియు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన పిలుపునిచ్చారు.

# గోపనపల్లిలో భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన భూములను హౌసింగ్ సొసైటీకి వెంటనే అందించాలి: ఆకుల రాజేందర్








**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ ఆదేశానుసారం ఈ రోజు భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ ద్వారా గోపనపల్లి లో ప్రభుత్వం టీఎన్జీవో లకు కేటాయించిన భూములు అన్యాక్రాంతం కావడం గురుంచి ఈ రోజు 40వ రోజు నిరసనలో భాగంగా టీఎన్జీవోస్ యూనియన్ హానుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ నాయకత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి టీ.ఎన్. జి. ఓస్. అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా నాయకులు పెద్ద ఎత్తున ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి తరలి వెళ్లి నిరసన ప్రదర్శన లో పాల్గొని విన్నూత రీతి లో నిరసన ప్రదర్శనలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ భూములను ఉద్యోగులకు కేటాయించాలని, ప్రభుత్వం వెంటనే అందుకు తగు ఉత్తర్వులు జారీ చేయాలని ఆకుల రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య గౌరవ అద్యక్షుడు శ్యామ్ సుందర్ కోశాధికారి పి.రాజేష్ ,కేంద్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీప్రసాద్ జనగామ జిల్లా అధ్యక్షుడు ఖాజా శారీప్ కార్యదర్శి పి.శ్రీనివాస్ ములుగు అధ్యక్షుడు పోలు రాజు ,మహబూబాబాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ , టీఎన్జీవో నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రాజ్యాంగ అవగాహన వేదిక బసవ కళ్యాణ తాలూకా అధ్యక్షురాలిగా రాజేశ్వరి మోరె నియామకం

**బీదర్ జిల్లా (కర్ణాటక) జై భీమ్ న్యూస్ :**



రాజ్యాంగం మరియు వారికి అందుబాటులో ఉన్న ప్రాథమిక ప్రభుత్వ సౌకర్యాల గురించి మహిళలు, యువత, విద్యార్థులు, పిల్లలు మరియు ముఖ్యంగా సీనియర్ పౌరులలో అవగాహన కల్పించడానికి బీదర్ జిల్లాలోని ప్రతి తాలూకాలో రాజ్యాంగ అవగాహన వేదిక అధ్యక్షుడిని ప్రతీకాత్మకంగా నియమిస్తున్నారు. సైద్ధాంతిక సిద్ధాంతాల యువ నాయకుడు బుద్ధ, బసవ, పూలే, షాహు మహారాజ్,అంబేద్కర్‌ను బసవ కళ్యాణ తాలూకా రాజేశ్వరి మోరె అధ్యక్షురాలిగా నియమించారు. రాజ్యాంగం, ఓటు వేయడం యొక్క ప్రాముఖ్యత, విద్య, ఆరోగ్యం, మహిళలు, యువత, పిల్లలు మరియు తాలూకా యొక్క సమగ్ర అభివృద్ధి గురించి సామాన్యులకు అవగాహన కల్పించడానికి రాజేశ్వరి మోరె ను నియమించినట్లు రాజ్యాంగ అవగాహన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు మహేష్ గోర్నాల్కర్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

# 20 ఏళ్ల తరువాత ఓయూకు సీఎం

మొదటి పేజీ తరువాయి

పోస్టుల భర్తీ జరిగి దశాబ్దాలు గడుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్క పోస్టును కూడా భర్తీ చేయకపోవడంతో వర్సిటీ అకడమిక్ పరంగా తీవ్రంగా దెబ్బతింటోంది. అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 1,400 టీచింగ్ పోస్టులకు గాను వెయ్యికి పైగా ఖాళీగా ఉన్నాయి. 2,300 నాన్-టీచింగ్ పోస్టులు కూడా భర్తీకి నోచుకోలేదు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే ఇంజనీరింగ్ విభాగంలో ఒక్క శాశ్వత ప్రొఫెసర్ కూడా లేరని, కాంట్రాక్టు, గెస్ట్ లెక్చరర్లతోనే నెట్టుకొస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉర్దూ విభాగంలో 19 మందికి గాను నలుగురు, సైకాలజీ, ఫిలాసఫీ విభాగాల్లో కేవలం ఇద్దరేసి ప్రొఫెసర్లు ఉండటం గమనార్హం. మరోవైపు, వందల ఎకరాల వర్సిటీ భూములు అన్యాక్రాంతం కావడం మరో పెద్ద సమస్యగా మారింది. నిజాం హయాంలో 2,200 ఎకరాలతో ఏర్పాటైన వర్సిటీ భూమి, ప్రభుత్వ రికార్డుల ప్రకారం 1950 నాటికి 1,627 ఎకరాలకు పరిమితమైంది. ప్రస్తుతం 251 ఎకరాలకు పైగా భూమి వివాదాల్లో ఉంది. కోర్టు విచారణలో సరైన పత్రాలు సమర్పించడంలో వర్సిటీ అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే భూ సర్వే చేసి, హద్దులు నిర్ణయించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. వీటితో పాటు, ప్రజాస్వామ్యానికి వేదికగా నిలిచిన విద్యార్థి సంఘం ఎన్నికలను పునరుద్ధరించాలని విద్యార్థులు కోరుతున్నారు. ఓయూ నుంచి ఎదిగిన ఎందరో నేతలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారని గుర్తుచేస్తూ, ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సీఎం పర్యటన ఈ సమస్యలన్నింటికీ ఒక పరిష్కారం చూపుతుందనే ఆశాభావంతో విద్యార్థి లోకం ఎదురుచూస్తోంది.

# 'నిరుద్యోగ యువత కలలు.. కష్టాలు.. కఠిన జీవన యాత్ర'





**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

విద్య అంటే వెలుగు అని మనం తరతరాలుగా నమ్ముతూ వచ్చాము. చదువుకున్నవాడికి ఉద్యోగం వస్తుంది, గౌరవం వస్తుంది, కుటుంబానికి సంతోషం వస్తుందని ప్రతి ఇంటిలోనూ తల్లిదండ్రులు కలలు కంటారు. కానీ ఈ కాలంలో ఆ కలలు చాలావరకు చీకటిలో కలిసిపోతున్నాయి. చదువుకున్నా కూడా ఉద్యోగం దొరకని పరిస్థితి ప్రతి ఇంటి గడపను తట్టి పోతుంది. ఒకవైపు డిగ్రీలు, పీజీలు, ఎంబీఏలు, ఇంజినీరింగ్, మెడిసిన్, పీహెచ్.డీలు పూర్తిచేసిన యువత ఉత్సాహంగా బయటకు వస్తుంటే, మరోవైపు వారికి తగిన అవకాశాలు లేక నిరుద్యోగుల బాటలో నడవాల్సిన పరిస్థితి వస్తోంది. ఈ సమస్య వ్యక్తిగతంగా ఒకరి జీవితాన్ని మాత్రమే కాదు, మొత్తం దేశ ఆర్థికవ్యవస్థను, సమాజాన్ని కూడా కుదిపేస్తోంది. మన దేశంలో చదువుకున్న నిరుద్యోగం అనే సమస్య పెరుగుతూ పోతోంది. ప్రతి సంవత్సరం వేలాది కాలేజీల్లో లక్షలాది మంది విద్యార్థులు డిగ్రీలు పూర్తిచేస్తారు. కానీ ఆ విద్యార్హతలకు సరిపడే ఉద్యోగాలు మాత్రం అంత వేగంగా పెరగడం లేదు. ఫలితంగా, ఒక్కొక్క పరీక్షకు లక్షలాది మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఉద్యోగం అంటే ఇప్పుడు కేవలం ఒక అవకాశం మాత్రమే కాదు, జీవితమే అన్నట్లుగా మారింది. ఏదో ఒక ఉద్యోగం దొరుకుతుందని ఆశిస్తూ యువత సంవత్సరాల తరబడి పోటీ పరీక్షల బాట పట్టి కాలాన్ని వృథా చేసుకుంటున్నారు. కొందరికి అవకాశాలు రాకపోవడంతో మానసిక సమస్యలు వస్తున్నాయి. తల్లిదండ్రుల కష్టాలతో చదివినా, చివరికి ఉపాధి లేకపోవడం వారి జీవితాలను దెబ్బతీస్తోంది. విద్యార్థులలో ఉన్నత విద్యపై ఆకర్షణ ఎక్కువైపోతోంది. కానీ ఆ చదువుకు తగ్గ అవకాశాలు లేవు. ప్రభుత్వ ఉద్యోగాలకోసం నోటిఫికేషన్లు ఆలస్యంగా వస్తున్నాయి. వచ్చినా కోర్టు కేసులు, రాజకీయ జోక్యాలు అడ్డంకులవుతున్నాయి. ప్రైవేట్ రంగంలో పరిస్థితి అంతా బాగోలేదు. అధిక పని గంటలు, తక్కువ జీతాలు, భద్రతలేని ఉద్యోగాలు యువతను మరింత నిరాశలోకి నెడుతున్నాయి. చదువుకున్నవారు పెద్ద కలలు కనుగానీ, వాస్తవం మాత్రం తక్కువ వేతనం ఇచ్చే చిన్న ఉద్యోగం కూడా దొరకకపోవడం. ఈ లోటు వల్ల సమాజంలో అసంతృప్తి పెరుగుతోంది. ఇక కుటుంబాలపై ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. పిల్లలకు మంచి భవిష్యత్తు కోసం అప్పులు చేసి చదివించిన తల్లిదండ్రులు, చివరికి వారు నిరుద్యోగులుగా మిగలడం చూసి విసిగిపోతున్నారు. యువతలో నిరాశ పెరుగుతోంది. ఆత్మవిశ్వాసం కోల్పోతున్నారు. కొందరు ఆత్మహత్యల దాకా వెళు తున్నారు. ఇది కేవలం ఒకరి దురదృష్టం కాదు, సమాజం మొత్తం భరించాల్సిన నష్టం. చదువుకున్న నిరుద్యోగుల సంఖ్య పెరగడం వల్ల నేరాలు పెరగడం, మద్యపాన అలవాట్లు పెరగడం, నిరసనలు, ఆందోళనలు పెరగడం సహజమైపోతున్నాయి. చదువుకున్న నిరుద్యోగం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతింటోంది. ఎందుకంటే విద్యపై పెట్టిన కోట్ల రూపాయల పెట్టుబడి వృథా అవుతోంది. చదివిన వారు పని చేయకపోవడంతో దేశ ఆదాయం పెరగడం లేదు. మానవ వనరులు వృథా అవుతున్నాయి. దేశం ముందుకు సాగాలంటే, చదువుకున్నవారి శక్తిని సద్వినియోగం చేసుకోవాలి. లేకపోతే విద్య ఉన్నా పనిలేని పరిస్థితి దేశాన్ని వెనక్కి నెడుతుంది. ఈ సమస్యకు పరిష్కారం సాధ్యం కాదు అనుకోవడం తప్పు. సరైన దిశలో కృషి చేస్తే మార్పు వస్తుంది. ప్రభుత్వం కొత్త రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. సాంకేతికత, గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఆరోగ్య రంగాల్లో అవకాశాలు సృష్టించాలి. చదువుకున్న యువతకు ప్రాక్టికల్ నైపుణ్యాలు నేర్పించాలి. పుస్తకాలపైనే ఆధారపడకుండా, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించాలి. స్వయం ఉపాధిని ప్రోత్సహించాలి. స్టార్టప్‌లకు సాయం చేయాలి. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల్లో అవినీతి, రాజకీయ జోక్యాన్ని తొలగించాలి. పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా నియామకాలు జరగాలి. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు పెంచాలి. పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామాల్లో కూడా అవకాశాలు పెంచితే సమస్య కొంతవరకు తగ్గుతుంది. చదువుకున్న నిరుద్యోగం అనేది ఒక మౌన తుఫాను లాంటిది. బయటకు అంతగా కనిపించకపోయినా, లోపల యువత జీవితాలను, కుటుంబాల కలలను చెదరగొడుతోంది. ఈ సమస్యను సమాజం గమనించాలి. ప్రభుత్వం గంభీరంగా తీసుకోవాలి. యువత నిరాశలో మునిగిపోకుండా, వారికి ఆశ కలిగించే మార్గాలను చూపాలి. ఎందుకంటే ఈ దేశానికి అతి పెద్ద ఆస్తి యువత. వారిని నిరుద్యోగులుగా వదిలేస్తే, అది దేశానికి నష్టమే. చదువు, ఉపాధి, అభివృద్ధి అనే త్రివేణి కలిసినప్పుడే ఈ దేశం నిజమైన ప్రగతి సాధిస్తుంది.



సోరుపాక అనిల్ కుమార్
కాకతీయ విశ్వవిద్యాలయం

# ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**




విద్యాసంస్థల్లో ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. త్వరలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోవుతున్న తరుణంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్ నియంత్రణపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఓ ప్రకటన చేస్తూ విద్యా సంస్థలలో ర్యాగింగ్‌కు పాల్పడటం అనేది తీవ్రమైన నేరమంగా పరిగణించబడుతుందని. ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని. ముఖ్యంగా సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడే విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని. దీనితో ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థుల విద్యా, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. అలాగే విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వుంటుందని. ఇందులో భాగంగా ప్రతి ఉన్నత విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల కొసం ప్రత్యేక పరివేక్షణ వుండాలని. ముఖ్యంగా ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలతో పాటు సెమినార్లు, వర్క్‌షాపులు నిరంతరం నిర్వహించాలని. విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకుగాను 24గంటల హైల్ప్‌లైన్ నంబర్లను విద్యాసంస్థల యాజమాన్యం అందుబాటులో వుంచాలని. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని. ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని. ర్యాగింగ్‌కు పాల్పడం ద్వారా విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలని పోలీస్ కమిషనర్ సూచిస్తూ. ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని. కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# అనాధ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు






**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండలోనిఅతిథి అనాథాశ్రమంలో దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బి.ఆర్. స్వీ నాయకులు కోరపల్లి రాజేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి అనాథ,మానసిక,దివ్యాంగ పిల్లలకు పండ్లు మరియు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొరపల్లి రాజేష్ మాట్లాడుతూ వాసుదేవరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని బిఆర్ఎస్ పార్టీలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఆశీస్సులతో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా బి.ఆర్.ఎస్వీ రాష్ట్ర నాయకులు మచార్ల శరత్ చంద్ర, తాడవేణి రమేష్, శివ, నంచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రీ స్క్రీనింగ్ కార్యక్రమం

## డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో 4వ దశ అసంక్రమిత వ్యాధుల (ఎన్.సి.డి) రీ స్క్రీనింగ్ కార్యక్రమం ఈ రోజు నుండి నిర్వహించడం జరుగుతుందని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య తెలియజేశారు. ఇందులో భాగంగా ఏఎన్ఎంలు, ఆశాలు కుటుంబ సభ్యుల వివరములు, వారికి ఉన్న ఆరోగ్య సమస్యలు, బిపి, షుగర్ క్యాన్సర్, ఇతర సమస్యలను గుర్తించడానికి ముందుగా తయారుచేసిన చెక్లిస్ట్ ప్రకారం కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకుంటారని, వారు అడిగిన వివరములు అందించి సహకరించాలని, అవసరమైన వారికి బిపి, అవసరమైన పరీక్షలు నిర్వహించాల్సి వస్తే వారికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పట్టణ ప్రాంత ప్రజలు, అపార్ట్మెంట్లలో నివసిస్తున్న వారు సహకరించాలని కోరారు. ఈ స్క్రీనింగ్ లో భాగంగా అభా కార్డును కూడా అప్డేట్ చేస్తారని ఆధార్ తో పాటు అభా కార్డు (ఆయుష్మాన్ భారత్ కార్డు)తో ఆరోగ్యపరంగా ఉపయోగాలు ఉన్నందువల్ల ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మట్టితో చేసిన ప్రతిమలను పూజిద్దాం పర్యావరణం ప్రేమికులవుదాం






## డాక్టర్ రతన్ సింగ్ ఠాకుర్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "మట్టి ప్రతిమలను పూజిద్దాం. పర్యావరణహిత ప్రేమికులనవుదాం" అనే పర్యావరణ పరిరక్షణ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వినాయకుడు అంటేనే ప్రకృతి కావున మట్టి వినాయకుల మరియు రసాయన రహిత రంగులను వాడి తద్వారా జల కాలుష్యాన్ని నివారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏవీవి కళాశాల ఎన్ఎస్-ఎస్ గత 20 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ప్రజలలో మార్పు వస్తుందని మట్టి వినాయకుల తయారీ చాలా పెరుగుతుందని ఇది ప్రస్తుతం 25% ఉన్నదని రానున్న రోజుల్లో 40% కావాలని చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే విద్యార్థులచే మట్టి వినాయకులను తయారుచేసి ర్యాలీ నిర్వహించడం జరిగినది దీని యొక్క ముఖ్య ఉద్దేశం పిఓపి వద్దు మట్టి వినాయకులే ముద్దు "నినాదంతో పిఓపి మరియు భూమిలో కాలువని వ్యర్థాన్ని రసాయన రంగులను చెరువులు సరస్సులలో కలువకుండా చూద్దాం మరియు మట్టి వినాయకుల వల్ల కలుగు లాభాలను ప్రజలకు తెలియజేస్తూ గణేష్ పూజలో వాడే ఇరవై ఒక్క రకాల పత్రిలు వాటి ఔషధ గుణములతో సర్వ రోగాలు పోతాయని తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం అనంతరం శ్రీనివాసరావు తయారుచేసిన ఔషధ మొక్కల విలువలకు సంబంధించిన గోడిపత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రిటైర్ అధ్యాపకుడు సర్వేశంగారు, సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రబ్బాని, దేవిశ్రీప్రసాద్, సాకేత్, చిరంజీవి, దస్తగిరి, క్రాంతి ,భరత్ ,శివశంకర్ నమ్రత , చందన ,ప్రవళిక, మన్విత, సుహన,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సురవరం అంతిమయాత్ర

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్:**

ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర ఆదివారం ప్రభుత్వ అధికార లాంఛనాలతో ముగిసింది. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, వేలాది మంది కార్యకర్తలు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన పార్థివదేహాన్ని కుటుంబ సభ్యులు గాంధీ మెడికల్ కాలేజీకి దానం చేసి ఆదర్శంగా నిలిచారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్ నుంచి సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర ప్రారంభమైంది. పోలీసు బ్యాండ్ వాయిద్యాల నడుమ సాగిన ఈ యాత్రలో పార్టీ కార్యకర్తలు ఎర్ర జెండాలతో పాల్గొన్నారు. 'కామ్రేడ్ సుధాకర్ రెడ్డి అమర్ రహే' అంటూ నినాదాలు చేశారు. పూలతో అలంకరించిన వాహనంపై ఉంచిన ఆయన పార్థివదేహానికి 'లాల్ సలాం' చెబుతూ నివాళులర్పించారు. సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి వద్దకు యాత్ర చేరుకున్న తర్వాత, పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి గన్ సెల్యూట్ సమర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి గౌరవ వందనం సమర్పించారు. కుటుంబ సభ్యులు సురవరం భౌతికకాయాన్ని గాంధీ ఆసుపత్రి వర్గాలకు అప్పగించారు. అంతకుముందు, మఖ్దూం భవన్‌లో ఉంచిన సుధాకర్ రెడ్డి పార్థివదేహానికి పలువురు ప్రముఖులు అంజలి ఘటించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాశ్ నారాయణ, ఎమ్మెల్సీ కోదండరామ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ వంటి అనేక మంది నేతలు ఆయనకు తుది నివాళులర్పించారు. 83 ఏళ్ల సుధాకర్ రెడ్డి వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో శుక్రవారం రాత్రి గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. నల్గొండ లోక్‌సభ స్థానం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచిన ఆయన, 2012 నుంచి 2019 వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు. కార్మిక వర్గం, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నేతగా తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఆయన తనదైన ముద్ర వేశారు. సుధాకర్ రెడ్డి కుటుంబం ఆయన కళ్లను ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేసింది.

# ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

**ర్యాగింగ్ మన సంస్కృతి కాదు, ఇలాంటి విష సంస్కృతికి ఎవరూ పాల్పడవద్దు**
**తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దు**
**ర్యాగింగ్ చేయడం నేరం, ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు**
**ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ చట్టం యాక్ట్ 1997 నుండి అమల్లోకి వచ్చింది**
**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్**

సిద్దిపేట జిల్లా జై భీమ్ న్యూస్

విద్యాసంస్థల్లో ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ మేడమ్ హెచ్చరించారు. త్వరలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోవుతున్న తరుణంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్ నియంత్రణపై సిద్దిపేట పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదివారం ఓ ప్రకటన చేస్తూ విద్యా సంస్థలలో ర్యాగింగ్‌కు పాల్పడటం అనేది తీవ్రమైన నేరమంగా పరిగణించబడుతుందని. ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని. ముఖ్యంగా సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడే విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని. దీనితో ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థుల విద్యా, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. అలాగే విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వుంటుందని. ఇందులో భాగంగా ప్రతి ఉన్నత విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల కొసం ప్రత్యేక పరివేక్షణ వుండాలని. ముఖ్యంగా ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలతో పాటు సెమినార్లు, వర్క్‌షాపులు నిరంతరం నిర్వహించాలని. విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకుగాను 24గంటల హైల్ప్‌ల్కైన్ నంబర్లను విద్యాసంస్థల యాజమాన్యం అందుబాటులో వుంచాలని. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని. ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని. ర్యాగింగ్‌కు పాల్పడం ద్వారా విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలని పోలీస్ కమిషనర్ సూచిస్తూ ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని, కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విధ్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. విద్యార్థిని విద్యార్థిని ఎవరైనా అవహేళన చేసిన అవమానంగా మాట్లాడిన ర్యాగింగ్ చేసిన వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**దేశ ప్రగతి మహిళా అభ్యున్నతిపై ఆధారపడి ఉంటుంది**
**కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**
**సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకం**
**గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తున్నాము.వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**

జై భీమ్ న్యూస్ వరంగల్

ఆత్మకూరు మండలం, పెద్దపురం గ్రామంలో ఎంపీ లాడ్స్ నిధుల నుండి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ... దేశ ప్రగతి మహిళా అభ్యున్నతిపై ఆధారపడి ఉంటుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబం, సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామన్న దిశగా, మొదటి సంవత్సరం 21,600 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించామన్నారు. పెద్దపురం అభివృద్ధి కోసం ఎంపీ నిధుల ద్వారా 20 లక్షలు కేటాయించడం నాకు ఆనందంగా ఉందన్నారు. ఈ కమ్యూనిటీ హాల్ గ్రామ మహిళలకు దోహదపడుతుందన్నారు. మహిళలు ఉపాధి కోసం డైరీ ఫార్ములు, చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాతే పేద కుటుంబాలకు ఇండ్లు లభించాయని పేర్కొన్నారు. పేదవారు అన్నం కోసం ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పథకం ప్రారంభించారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 6,500 కోట్లు వడ్డీలు కడుతూనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ%-%అభివృద్ధి కార్యక్రమాలను ఆపకుండా కొనసాగిస్తోందని స్పష్టం చేసారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీ డా. కడియం కావ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రజిత, కవిత, జ్యోతి, స్పెషల్ ఆఫీసర్ నిర్మల, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీవో విమల, సీసీలు రజిని, భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ సునంద సుధాకర్ రెడ్డి, మండల పార్టీ, గ్రామ పార్టీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా జనహిత పాదయాత్రలో అందరూ భాగస్వాములు కావాలి

జై భీమ్ న్యూస్ వరంగల్

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్ చేపట్టే పాదయాత్ర లో స్వచ్ఛందంగా కార్యకర్తలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలి. వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు. ఏఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్ర ఆగస్టు 25న సాయంత్రం 04:30 గంటలకు వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద మార్కెట్ చేపట్టే జనహిత పాదయాత్ర,కార్నర్ మీటింగ్ సంబంధించి పార్టీ కార్యకర్తలతో సమావేశం ను విజయవంతం చేయటానికి గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి లి కేఆర్ నాగరాజులి అధ్యక్షతన వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే అధికార క్యాంప్ కార్యాలయం లో ముఖ్యఅతిథిలుగా వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ పిసిసి ప్రధాన కార్యదర్శి లి దుద్దిల శ్రీనుబాబు , టెస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. తొలుత ఇల్లంద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించే స్థలాన్ని నేడు క్షేత్రస్థాయిలో నాయకుల, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ లో ఉన్న అన్ని విభాగాల శ్రేణులు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నాగరాజు పార్టీ ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు. గడిచిన 20 నెలల్లో భారతదేశంలోనే ఏ ప్రభుత్వం చేపట్టలేని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సవివరంగా ఈ యాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామని చెప్పారు.రాహుల్ గాంధీ చేపడుతున్న కార్యక్రమాలు,ఆలోచన విధానాలను ప్రజల వివరించే దిశగా సాగాలని ప్రజలకు మరింత చేరువ



అయ్యేందుకు పాదయాత్ర దోహదపడుతుందని వివరించారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఇకపై అభివృద్ధి తో పాటు పార్టీ బలోపేతం,కార్యకర్తలు అభివృద్ధి,పదవులు విషయంలో మరింత చురుకుగా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయం సాధించి తీరుతామని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సమన్వయ సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బ్యాట్ దొంగతనానికి వెళ్లి బాలిక హత్య?

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్



తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమైన కూకట్ పల్లి, బాలిక హత్య కేసును శుక్రవారం సాయంత్రం పోలీసులు చేదించారు. బాలిక సహస్ర ఇంటి సమీపంలో ఉన్న బాలుడే ఆమెను హత్య చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారించారు. కూకట్‌పల్లి మైనర్ బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పదో తరగతి చదువుతున్న బాలుడు సహస్రను దారుణంగా హత్య చేశాడు. ఇక ఈ కేసు విచారణలో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. బాలుడు పక్కా పథకం ప్రకారమే బాలిక సహస్రను హత్య చేశాడని.. ఆ తర్వాత తన గురించి ఎవరికి తెలియకుండా.. ఎంతో తెలివిగా వ్యవహరించి తమనే బురిడీ కొట్టించాడని పోలీసులు తెలిపారు. ఇక ఈకేసుకు సంబంధించి సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్‌లు కీలక వివరాలు వెల్లడించా రు.సీపీ అవినాష్,మీడియా సమావేశంలో మాట్లాడు తూ.. మృతురాలు ఇంట్లో ఉన్న బ్యాట్ దొంగతనం చేయడం కోసమే నిందితుడు వారి ఇంటికి వెళ్లాడని తెలిపారు. నిందితుడైన బాలుడు.. సహస్ర వాళ్ల ఇంట్లో కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ని తీసుకుని బయటకు వస్తుండగా.. అక్కడే కూర్చుని టీవీ చూస్తున్న సహస్ర అతడిని చూసి దొంగా.. దొంగా అని అరిచిందని.. దీంతో కంగారుపడ్డ బాలు డు.. సహస్ర అరుపులు ఎవ రైనా వింటే వచ్చి తనను చూస్తారని భయపడి ఆమెను కిందకు తోశాడని తెలిపారు. ఆ వెంటనే తన దగ్గర ఉన్న కత్తితో సహస్రపై విచక్షణార హితంగా దాడి చేసి చంపేశాడని పోలీసులు వెల్లడించారు.ఆ తర్వాత నేరం కప్పిపుచ్చు కోవడానికి బాలుడు చాలా తెలివిగా వ్యవహరించాడని పోలీసులు తెలిపారు. హత్యకు వాడిన కత్తిని కడిగి దాచాడని.. అలానే తన టీ షర్ట్‌పై రక్తపు మరకలు పడ్డాయని.. తల్లిదండ్రులకు తెలియకుండా వాటిని కవర్ చేసుకుని ఇంట్లోకి వెళ్లి.. స్నానం చేసిన తర్వాత షర్ట్‌ని వాషింగ్ మెషిన్‌లో వేసినట్లు వెల్లడించారు. ఇక బాలుడి వద్ద దొరికిన లేటర్ ఇప్పుడు రాసింది కాదని.. ఎప్పుడో నెల క్రితం రాశాడని.. పోలీసులు తెలిపారు. విచారణ సందర్భంగా నిందితుడు పోలీసులను తప్పు దారి పట్టించాడని చెప్పుకొచ్చారు. అయితే బాలుడు కేవలం బ్యాట్ దొంగతనం కోసమే బాలిక ఇంటికి వెళ్లాడని.. డబ్బులు దొంగతనం చేయలేదని పోలీసులు తెలిపారు. అలానే బాలుడు స్కూల్‌కి సరిగా వెళ్లేవాడు కాదని.. యూట్యూబ్, ఓటీటీల్లో క్రైమ్, థ్రిల్లర్ మూవీలు చూసి.. తనదైన లోకంలో ఉండే వాడని.. వాటి ప్రభావంతోనే దొంగతనానికి ప్లాన్ వేసుకున్నాడని పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద కత్తి, లేఖ దొరికిందని తెలిపారు. అయితే బాలుడి తల్లి ముందుగానే దీని గురించి నిందితుడిని ప్రశ్నించిందని.. అప్పుడు నిందితుడు నువ్వే నన్ను పట్టించేలా ఉన్నావని అన్నాడని నిందితుడి తల్లి తెలిపిందని పోలీసులు చెప్పుకొచ్చారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**

కరీంనగర్ జై భీమ్ న్యూస్



విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ హెచ్చరించారు. త్వరలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఆదివారం ఆయన ఈ ప్రకటన విడుదల చేశారు. ర్యాగింగ్‌కు పాల్పడడం తీవ్రమైన నేరమని, ఇది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుందని ఆయన అన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లపై చేసే వేధింపులు, అసభ్యకర కార్యకలాపాలు చట్ట ప్రకారం శిక్షార్హమని ఆయన స్పష్టం చేశారు. అటువంటి చర్యలకు పాల్పడిన విద్యార్థులను విద్యాసంస్థల నుండి తొలగించడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి ఉజ్వల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

**విద్యాసంస్థల యాజమాన్యానికి సూచనలు..**

ర్యాగింగ్ నియంత్రణ కోసం విద్యాసంస్థల యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ప్రతి కళాశాలలో యాంటీ-ర్యాగింగ్ కమిటీలు, స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, కొత్తగా వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. అంతేకాకుండా, ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు, సెమినార్లను నిరంతరం నిర్వహించాలని, విద్యార్థుల ఫిర్యాదుల కోసం 24 గంటల హెల్ప్‌లైన్ నెంబర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**విద్యార్థులకు విజ్ఞప్తి..**

సహ విద్యార్థుల పట్ల ఎటువంటి వేధింపులకు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ర్యాగింగ్ విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. ర్యాగింగ్ సమాచారం అందించడానికి డయల్ 100 లేదా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 8712670744, 8712670745కు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కమిషనర్ తెలిపారు. అందరి సహకారంతో ర్యాగింగ్ రహిత సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ‘పరమ్ సుందరి’లో తన పాత్రపై విమర్శలు



బాలీవుడ్ యువ నటి జాన్వీ కపూర్ తన తాజా చిత్రం ‘పరమ్ సుందరి’ విషయంలో ఎదురవుతున్న విమర్శలపై స్పందించారు. కేరళ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో మలయాళీ యువతి పాత్రలో ఉత్తరాదికి చెందిన జాన్వీ నటించడంపై సోషల్ మీడియాలో కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ ట్రోల్స్‌కు ఆమె తనదైన శైలిలో సమాధానమిచ్చారు. ఈ క్రమంలో తన తల్లి, దివంగత నటి శ్రీదేవిని గుర్తుచేసుకున్నారు. ‘పరమ్ సుందరి’ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన జాన్వీ, “నేను మలయాళీ అమ్మాయిని కాదన్నది నిజమే. కానీ మా అమ్మ శ్రీదేవి కూడా మలయాళీ కాదు. అయినప్పటికీ ఆమె దక్షిణాది చిత్రాల్లో ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారు. నాకు కేరళ సంస్కృతి అంటే ఎంతో ఇష్టం, మలయాళ సినిమాలకు నేను పెద్ద అభిమానిని” అని తెలిపారు. ఈ సినిమాలో తాను కేవలం మలయాళీగానే కాకుండా, తమిళ యువతిగా కూడా కనిపిస్తానని ఆమె స్పష్టం చేశారు. ఇది కేవలం వినోదం కోసం తీసిన చిత్రమని, ఇందులో భాగం కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఇటీవల విడుదలైన ‘పరమ్ సుందరి’ ట్రైలర్ తర్వాత జాన్వీపై విమర్శలు మొదలయ్యాయి. “మలయాళ నటీమణులు అందుబాటులో లేరా?” అంటూ గాయని పవిత్రా మేనన్‌తో సహా పలువురు నెటిజన్లు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే జాన్వీ ఈ వ్యాఖ్యలు చేశారు. తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రా కథానాయకుడిగా నటిస్తున్నారు. కేరళకు చెందిన సుందరి దామోదరం పిళ్లై (జాన్వీ), ఢిల్లీకి చెందిన పరమ్ సచ్‌దేవ్ (సిద్ధార్థ్) మధ్య సాగే ప్రేమకథే ఈ సినిమా. ఆగస్టు 29న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ట్రైలర్‌లో జాన్వీ చెప్పిన “కేరళ.. మలయాళం మోహన్ లాల్, తమిళనాడు.. తమిళ్ రజనీకాంత్, ఆంధ్ర.. తెలుగు అల్లు అర్జున్” అనే డైలాగ్ బాగా ప్రాచుర్యం పొందింది.

## తొర్రూరులో ఘనంగా రెడ్డి సంక్షేమ పరివార్ 13వ వార్షికోత్సవం

తొర్రూర్ (జై భీమ్ న్యూస్)





తొర్రూరు మండలంలోని రెడ్డి గార్డెన్స్‌లో రెడ్డి సంక్షేమ పరివార్ ఆధ్వర్యంలో 13వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేడుకల్లో భాగంగా సమాజ సేవకు ప్రాధాన్యం ఇస్తూ, సంస్థ తరఫున 13 మంది రెడ్డి వితంతువులకు కుట్టుమిషన్లు పంపిణీ చేయగా, 34 మంది పేద రెడ్డి విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, “వెనుకబడిన వారికి చేయూతనివ్వడం, విద్యను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత. రెడ్డి సంక్షేమ పరివార్ చేస్తున్న ఈ సేవా కార్యక్రమం అభినందనీయం” అన్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, “అనాథలు, వితంతువులు, పేద విద్యార్థులకు చేయూతనివ్వడం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుంది” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ పరివార్ అధ్యక్షుడు ముద్దం విక్రమ్ రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ట్రెజరర్ రవీందర్ రెడ్డి, డా. రాజేందర్ రెడ్డి, అనుమండ్ల దేవేందర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వేడుక విజయవంతం కావడానికి కృషి చేసిన రెడ్డి సంక్షేమ పరివార్ సభ్యులు, స్థానిక రెడ్డి సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## మైలారం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు - భద్రతా చర్యలకు గ్రామస్తుల ముందడుగు





రాయపర్తి (జై భీమ్ న్యూస్)

మైలారం గ్రామంలో భద్రతా చర్యలను బలోపేతం చేసేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమాన్ని ఎస్సై ముత్యం రాజేందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామ భద్రత,ప్రజల రక్షణ దృష్ట్యా చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, దాతలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో చోరీలు, దొంగతనాలు,అనుమానాస్పద కదలికలను నివారించడంతో పాటు,పిల్లల భద్రత,మహిళల రక్షణకు సీసీ కెమెరాలు “కంటి చూసే కంటిగా” ఉపయోగపడతాయని ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు. ప్రధాన కూడళ్లు, దేవాలయాలు, పాఠశాలలు, బస్ స్టాప్‌ల వద్ద కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు విశేషంగా స్పందించారు. ఇప్పటికే రూ.2 లక్షల రూపాయల విరాళాలు దాతలు అందజేశారు. కెమెరాల సంరక్షణ,నిరంతర తనిఖీ కోసం గ్రామస్థులే బాధ్యత తీసుకోవాలని, అవసరమైతే కంట్రిబ్యూషన్ ద్వారా మరిన్ని నిధులు సేకరించవచ్చని ఆయన సూచించారు. “గ్రామ భద్రత మనందరి బాధ్యత. ప్రభుత్వం – పోలీస్ శాఖ – ప్రజల భాగస్వామ్యం వల్లే నేరాల రహిత సమాజాన్ని నిర్మించగలం”అని ఎస్సై రాజేందర్ అన్నారు.

## తెలంగాణలో దారుణం..

### గర్భిణీని ముక్కలుగా నరికిన భర్త.. మూసీలో శరీర భాగాలు!

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

మనుషుల్లో మానవత్వం మాయమవుతోంది. కొంతమంది రాక్షసులకంటే దారుణంగా తయారవుతున్నారు. నిండు గర్భిణీని అంత ఘోరంగా చంపాడంటే.. అతను ఎలాంటి వాడో, అతని మనస్తత్వం ఎంత ఘోరంగా ఉంటుందో.. మీరే ఊహించుకోండి. తెలంగాణలోని మేడ్చల్ జిల్లా, మేడిపల్లి పరిధిలోని బాలాజీ హిల్స్‌లో జరిగిన ఒక దారుణ ఘటన స్థానికుల్ని షాకయ్యేలా చేసింది. 22 ఏళ్ల గర్భిణీ అయిన శ్వాతిని ఆమె భర్త మహేందర్ రెడ్డి కిరాతకంగా రంపంతో ముక్కలుగా కోసి హత్య చేశాడు. ఈ దంపతులు వికారాబాద్ జిల్లా.. కామారెడ్డిగూడకు చెందినవారు. వీరు ప్రేమించి వివాహం చేసుకున్నారు. కేవలం 25 రోజుల కిందట హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారు. మహేందర్ రెడ్డి ర్యాపిడో నడుపుతూ ఉండేవాడు. అయితే, నరరూప రాక్షసుడిలా మారిన మహేందర్ రెడ్డి.. ఆమెను రోజూ చిత్ర హింసలు పెడుతూ.. చివరకు హత్య చేశాడనే ఆరోపణలు వస్తున్నాయి. మహేందర్ రెడ్డి, ఐదు నెలల గర్భిణీ అయిన తన భార్య శ్వాతిని ఆగస్టు 22 మధ్యాహ్నం వేళ.. రంపంతో కోసి హత్య చేశాడు. హత్యానంతరం, ఆమె శరీరాన్ని మరిన్ని ముక్కలుగా నరికాడు. తల, చేతులు, కాళ్లను చిన్న ముక్కలుగా నరికి.. కవర్లలో ప్యాక్ చేసి.. మూసీ నదిలో పడేశాడు. ఐతే.. మొండాన్ని మాత్రం ఇంకా పారేయలేదు. ఐతే.. తన భార్య ఆత్మ హత్య చేసుకుంది అని.. తన సోదరుడికి కాల్ చేసి చెప్పాడు.

